Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 119 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 14 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# గ్రెనేడ్ దాడికి ఉగ్ర కుట్ర.. భగ్నం చేసిన పోలీసులు




**ఇంటర్నెట్ డెస్క్:** ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో తనిఖీలను ముమ్మ రం చేసిన పోలీసులు మరో ఉగ్ర కుట్రను భగ్నం చేశారు. పంజా బ్‌లో గ్రెనేడ్ దాడులకు కుట్ర పన్నిన వారిని అరెస్ట్ చేశామని లూథి యానా పోలీసులు తాజాగా వెల్లడించారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ ప్రోద్బలంతో గ్రెనేడ్ దాడికి సిద్ధమవుతున్న మాడ్యుల్‌ను పోలీసులు ఆదిలోనే అడ్డుకున్నారు. 10 మంది నిందితులను అరెస్ట్ చేశారు. మలేషియాలోని ఆపరేటర్ల ద్వారా నిందితులు కుట్ర పన్నినట్టు పోలీసులు తెలిపారు. పాక్‌లోని హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరుపుతూ హ్యాండ్ గ్రెనేడ్‌ల సేకరణ, డెలివరీ చేస్తున్నారని చెప్పారు. అధిక జనాభా ఉన్న ప్రాంతంలో గ్రెనేడ్ దాడి చేసి రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించేందుకు నిందితులు ప్లాన్ చేసినట్టు పంజాబ్ డీజీపీ తెలిపారు. ఇక ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో వార్తల్లో నిలిచిన అల్ ఫలాహ్ యూనివర్సిటీకి నేషనల్ ఎసెస్‌మెంట్ అండ్ ఎక్రిడిషన్ కౌన్సిల్ (న్యాక్) షోకాజ్ నోటీసులను జారీ చేసింది. యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో గుర్తింపునకు సంబంధించి తప్పుడు సమాచారం ఉండటంతో నోటీసులు జారీ చేసింది. న్యాక్ గుర్తింపు లేకపోయినా ఉన్నట్టు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారని నోటీసుల్లో తెలిపింది. అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్లు కొందరు ఢిల్లీ పేలుళ్లకు కుట్ర పన్నినట్టు వెలుగులోకి రావడంతో దర్యాప్తు సంస్థలు యూనివర్సిటీపై కూడా దృష్టి సారించాయి. హర్యానాలోని ఫరీదాబాద్ జిల్లా ధౌజ్ గ్రామంలో ఈ యూనివర్సిటీ ఉంది. 1997లో ఇంజినీరింగ్ కాలేజీగా దీన్ని ప్రారంభించారు. 2014లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి యూనివర్సిటీ హోదా వచ్చింది. ఈ యూనివర్సిటీకి అనుబంధంగా 2019లో అల్ ఫలాహ్ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారు.

# గుడ్ న్యూస్.. వారి కోసం నిధులు విడుదల చేసిన కూటమి సర్కార్


**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. వైసీపీ విధ్వంస పాలనలో కుంటుపడిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టిస్తోంది. ఎన్నికల హామీ మేరకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్నీ అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి సర్కార్ కృషి చేస్తోంది. రాష్ట్రానికి వరసగా పెట్టుబడులు తీసుకురావడమే కాకుండా సూపర్స్ సిక్స్‌లోని ప్రతి హామీని అమలు చేసి ఔరా అనిపించింది. సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని గత ఆగస్టు నెల నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకూ ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అక్టోబర్ వరకూ ఈ పథకానికైన ఖర్చును ఏపీఎస్ ఆర్టీసీకి చెల్లిస్తూ కూటమి సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. మహిళల జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది చంద్రబాబు సర్కార్. రెండున్నర నెలల్లో మహిళలకు టికెట్లు జారీ చేసిన మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ మేరకు రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్త్రీశక్తి పథకం కోసం ఆర్టీసీకి నిధులు విడుదల చేయడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఏ, అలాగే ఆర్టీసీ కార్మిక పరిషత్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.




# 'పరకామణి' కేసులో టీడీపీ జోక్యం ఉండదు

**తిరుపతి, (రాజధాని వార్తలు):** పరకామణి చోరీ కేసుపై సీఐడీ జరుపుతున్న దర్యాప్తులో టీడీపీ జోక్యం ఉండదని, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలంటూ ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌ను కోరారు. తిరుపతిలోని పద్మావతి అతిథి గృహం కాన్ఫరెన్సు హాలులో ఆయన టీడీపీ నేతలతోపాటు సీఐడీ చీఫ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. శ్రీవారి పరకామణిలో ఎన్ని వందల కోట్లు కొట్టేశారో తెలియాల్సి వుందన్నారు. ఈ కేసును నెలలోనే లోక్ అదాలత్‌లో రాజీ చేయడం వెనుక ఎవరున్నదీ ప్రజలకు తెలియాల్సి వుందన్నారు.
హైకోర్టు ఇచ్చిన సమయం చాలకపోతే ఇంకా వ్యవధి తీసుకుని వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. టీటీడీకి ఆస్తులను బదిలీ చేసిన సమయంలో స్టాంప్ డ్యూటీ ఎవరు చెల్లించారో తేల్చాలన్నారు. దీని వెనుక ఎంత పెద్దవారున్నా వదలి పెట్టవద్దని కోరారు. నిక్కచ్చిగా, నిర్భయంగా విచారణ చేయాలని అభ్యర్థించారు. పరకామణి చోరీ కేసు రాజీకి కర్త, కర్మ, క్రియ అంతా భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, ధనంజయరెడ్డిలేనని ఆరోపించారు.

# 30వ సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్- 2025 కు విస్తృత ఏర్పాట్లు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో రెండు రోజులపాటు జరుగనున్న 30వ సిఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సు 2025 నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి.భారతప్రభుత్వంమరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సిఐఐ భాగస్వామ్యంతో సాగరతీర నగరమైన విశాఖపట్నం ఆంధ్ర విశ్వ కళా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సిఐఐ సమ్మిట్ జరగనుంది.ఇందుకు సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.రెండు రోజులపాటు జరిగే ఈసదస్సుకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ ప్రధాన వేదికగా ఉండగా దానికి అనుబంధంగా వివిధ హాళ్ళను ఏర్పాటు చేశారు.అక్కడ వివిధ ప్లినరీ సెషన్లు జరగనున్నాయి. రెండు రోజుల సిఐఐ సమ్మిట్లో భాగంగా 14వ తేది శుక్రవారం ఉ. 8.30 గం.ల నుండి ఉ.10.30 గం.ల వరకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమంలో భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొనుండగా రాష్ట్ర గవర్నర్ జస్టీస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొనున్నారు. అదే విధంగా కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖామాత్యులు పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు కీలకోపాన్యాసం చేయనున్నారు. ఇంకా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టిజి భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జి, పలువురు పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొనున్నారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.45 గం.ల వరకు ఓపెనింగ్ ప్లినరీ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ అతిధులుగా కేంద్ర మంత్రి పియుష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే పలువురు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు. అదే సమయంలో వివిధ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. సా.8 గం.ల వరకు జరగనున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో (మిగతా 2వ పేజీలో)

# పెట్టుబడుల సదస్సుకు ముందే భారీగా ఎంఓయూలు కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రభుత్వం - ఎంవోయూల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సీఐఐ సదస్సుకు ముందుగానే ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం చాలా సంతోషకరం. పెట్టుబడులకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు ధన్యవాదాలు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి భారీ పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తున్నాయి. దేశం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ వేగంలో మనం ముందుడాలి. పెట్టుబడులు సాధించాలి. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో ముందుంచాలి అనేది మా ప్రయత్నం. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయి. మా ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలను ఇస్తోంది. ఏపీకి 1000 కి.మీ మేర సముద్ర తీరం ఉంది. పోర్టులు, రోడ్లు, రైలు మార్గం వంటి వాటి ద్వారా ఏపీ లాజిస్టిక్స్ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది. దీన్ని వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాం. హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉన్నాయి. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మినరల్ వెల్త్ ఉంది. వీటి విలువను మరింత పెంచగలిగే పరిశ్రమలు తెస్తున్నాం. ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తోంది. ఆలోచనలతో వచ్చే వారికి అవకాశాలు కల్పిస్తాం. ఒప్పందం చేసుకున్న ప్రతి సంస్థకు భూములు కేటాయిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు వేగంగా పనులు గ్రౌండ్ చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వెళ్తున్నాం. మా ప్రభుత్వం నుంచి అనుమతులు సహా ఏ విషయంలోనూ జాప్యం ఉండదు... మీ వైపు జాప్యం జరిగితే కంపెనీ పెట్టే వరకు వెంటపడతాం. ఫలితం సాధిస్తాం. నేను కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త అన్నాను... కానీ కొన్ని కుటుంబాల నుంచి ఇద్దరు ముగ్గురు వ్యాపారస్తులు వస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలకు ఎంతో గర్వకారణం.

# ఏపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కారు పరుగులు

**- మా ముఖ్యమంత్రికి కొత్తనగరాలు నిర్మించిన చరిత్ర ఉంది - ఆ అనుభవంతోనే అద్భుతమైన అమరావతి నిర్మాణం చేపట్టారు - భారీ పెట్టుబడుల ఆకర్షణలో చరిత్ర సృష్టిస్తున్నాం - యుఎస్ - ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్**

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై నమో అంటే నరేంద్ర మోడీ కాదు... నాయుడు అండ్ మోడీ. ఇద్దరు సమర్ధ నేతల నేతృత్వాన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన యుఎస్ – ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అడోబ్ ఛైర్మన్ శంతను నారాయణ్ సంధానకర్తగా వ్యవహరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులతో మేం చరిత్ర సృష్టిస్తున్నాం. బ్రెయిన్ డ్రెయిన్ నుంచి బ్రెయిన్ గెయిన్ చేస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ ద్వారా ఎపిలో పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నాం. టూరిజం రంగంలో 50వేల హోటల్ రూమ్‌లు లక్ష్యంగా పెట్టుకున్నాం, ఇప్పటికే 8 వేల 500 రూమ్‌లు వసతి అందుబాటులోకి తెచ్చాం. నేను $180 బిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధిని. మా లక్ష్యం $2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ. ఏపిలో మేం అధికారంలోకి వచ్చిన కేవలం 17 నెలల్లో ఇప్పటివరకు $120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాం. మా రాష్ట్రంలో గూగుల్ $15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టబోతోంది. ఇది భారతదేశ చరిత్రలో సింగిల్ లార్జెస్ట్ ఎఫ్ డిఐ ఇన్వెస్టిమెంట్. ఆర్సెలర్స్ మిట్టల్ సంస్థ భారత్‌లో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను విశాఖపట్నం సమీపంలో నిర్మించబోతోంది. కేవలం ఒకే ఒక్క జూమ్ కాల్ ద్వారా ఈ భారీ ఉక్కుపరిశ్రమను రప్పించగలిగాం. ఎపిలో భారీ పెట్టుబడులు రావడానికి 3 కారణాలు ఉన్నాయి. ఒకటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. రెండోది మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లీడర్ షిప్ ట్రాక్ రికార్డు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో చేపట్టిన సంస్కరణలన్నింటినీ ఎపి వెనువెంటనే అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో మేం బెస్ట్ ఇన్ క్లాస్ పాలసీలను అమలు చేస్తున్నాం. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చేవారికి అత్యుత్తమ ప్రోత్సహకాలు అందజేస్తున్నాం. పారిశ్రామికవేత్తలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాం. మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి నాలుగు దశాబ్దాల సుదీర్ఘమైన ట్రాక్ రికార్డు (మిగతా 2వ పేజీలో)




# గురుకుల పరిసరాలను పరిశుభ్రం చేయాలి : పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథనిలోని గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హాస్టల్‌లో అందించే భోజనం నాణ్యత పెంచాలని, విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ముఖ్యమైన పాఠ్యాంశాలను రివిజన్ చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగరంలో జన సునామీని తలపించిన వైస్సార్సీపీ నిరసన కార్యక్రమం

- ఎటు చూసిన జనం, క్రిక్కిరిసిన విఆర్‌సి సెంటర్ - నిరసన హోరుతో మార్మోగిన నెల్లూరు నగరం - మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో ఎగసిన ఉద్యమ పోరు - ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి నేతృత్వంలో.. దిగ్విజయంగా సాగిన నిరసన ర్యాలీ - భారీగా తరలి వచ్చి నిరసన తెలియజేసిన విద్యార్థి, యువజన విభాగం నేతలు - మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వరకు మారుమోగిన నినాదాలు












**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోరు కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలతో పాటుగా యువజన, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. విఆర్‌సి కూడలి నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ.. కలెక్టరేట్ వరకు జన ప్రభంజనంలా సాగింది. మెడికల్ కళాశా లలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. యువజన విద్యార్థి విభాగాల నేతల చేసిన నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మారుమోగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జాయింట్ కలెక్టర్‌ని కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకునేలా ప్రభుత్వానికి తమ అభ్యర్థనను తెలియజేయాలని కోరుతూ.. మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభం అయ్యే వరకు కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే వైసిపి ప్రభుత్వంలో ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. ఆయా కళాశాలలకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు తీసుకు వచ్చి ప్రారంభించే క్రమంలో మూడు దశల్లో పూర్తి చేసి ప్రజలకు అందించాలని నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగా మొదటి దశలో కళాశాలలు పూర్తిచేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన కళాశాలలను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఈరోజు అవేమీ పట్టవు అన్నట్టుగా ప్రైవేటు వ్యక్తులకు ఆ కళాశాలలను అప్పగించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు ఈ మెడికల్ కళాశాలలన్నిటిని వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు అప్పనంగా కారు చౌకగా కట్టబెట్టారని మండిపడ్డారు. ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేస్తున్నారని అన్నారు. మీవెంట మేముంటాం ఇది మా పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని ప్రభుత్వ వైద్యం పేదలహక్కని వారు ముందుకు రావడం చూస్తుంటే ఈ ఉద్యమానికి ఎంత బలం చేకూరుతుందో అర్థం అవుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు 175 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీలు చేపట్టి.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకునే దిశగా.. అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ రోజు నెల్లూరు నగర నియోజకవర్గంలో జరిగిన ఉద్యమ పోరు కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలియజేయడం చూస్తుంటే ప్రజల్లో ఈ ఉద్యమానికి లభిస్తున్న స్పందన అర్థమవుతుందన్నారు.

రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉప సంహరించుకునేలా ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయంలోకి సరుకులు చేర్చేందుకు.. కొత్త 'బ్యాగ్ కన్వేయర్'



**తిరుమల, (రాజధాని వార్తలు):** తిరుమల శ్రీవారి ఆలయంలోకి ముడి సరుకులు చేర్చేందుకు నూతన బ్యాగ్ కన్వేయర్ (బ్యాగ్ స్టాగర్) అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా శ్రీవారికి సమర్పించే అన్నప్రసాదాలు, లడ్డూలు, వడలు, ఇతర ప్రసాదాలన్నీ సంప్రదాయం మేరకు శ్రీవారి ఆలయంలోని పోటు (కట్టెల పొయ్యితో కూడిన వంటశాల)లోనే తయారవుతాయి. ఈ మేరకు నిత్యం దాదాపు 50 టన్నుల నుంచి 65 టన్నుల ముడిసరుకులను ఆలయంలోకి పంపాల్సి ఉంటుంది. మహద్వారం నుంచి ఈ సరుకులను తరలించడం అంటే భక్తులకు ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ క్రమంలో 35 ఏళ్లుగా ఆలయం వెనుక భాగంలో ఉన్న ఉగ్రాణం (ముడిసరుకుల నిల్వ ప్రదేశం) నుంచి టీటీడీ బ్యాగ్ కన్వేయర్ ద్వారా సరుకులను ఆలయంలోకి పంపుతున్నారు. అప్పట్లో చెన్నైకి చెందిన ఓ సంస్థ ఈ బ్యాగ్ కన్వేయర్‌ను విరాళంగా అందించింది. ప్రసాదాల తయారీకి కావాల్సిన సరుకులను చిన్నపాటి మూటలు కట్టి ఈ కన్వేయర్‌పై ఉంచితే దాదాపు 40 అడుగుల ఎత్తులో ఉన్న ఆలయ ప్రాకారం పైకి చేరుతాయి. అక్కడి సిబ్బంది ఈ సరుకులను తీసుకుని ప్రసాదాల తయారీకి వినియోగిస్తారు. ఇది ప్రతిరోజు జరిగే ప్రక్రియ. అయితే దాదాపు 35 ఏళ్ల క్రితం నుంచి వినియోగిస్తున్న ఈ బ్యాగ్ కన్వేయర్ నిత్యం మరమ్మతులకు గురవుతోంది. అప్పటికప్పుడు మరమ్మతులు పూర్తిచేసి సిద్ధం చేసినప్పటికీ బ్యాగ్ కన్వేయర్ బాడీ పూర్తిగా దెబ్బతిన్నట్టు అధికారులు గుర్తించారు. కన్వేయర్ కింద నిత్యం భక్తులు కూడా రాకపోకలు సాగిస్తున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకూడదనే ముందస్తు జాగ్రత్తగా టీటీడీ నూతన బ్యాగ్ కన్వేయర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఓ దాత సహకారంతో నాగ్‌పూర్ నుంచి నూతన బ్యాగ్ కన్వేయర్‌ను తిరుమలకు తీసుకు వచ్చారు. ప్రస్తుతం ఇందులోనే హైడ్రాలిక్, బాడీ వంటి వాటిని పరిశీలన చేస్తున్నారు. రానున్న రెండుమూడు రోజుల్లో దీన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రానున్నారు.

## ఈ నెల 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారతపై చర్చా గోష్టి తదితర కార్యక్రమాలతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజాతో కలసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

## 30వ సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్- 2025 కు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా 15వ తేది ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం వరకూ వివిధ ప్లీనరీ హాల్లో పలు ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 5 గం.ల నుండి 5.45.గంల వరకు ఈ రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుక ప్రధాన వేదికైన ఆంధ్రప్ర దేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో జరగనుంది.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ అతిథులుగా పాల్గొనున్నారు. అదేవిధంగా సిఐఐ ఉపాధ్యక్షులు సుచిత్రా కె.యల్ల, సిఐఐ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్మన్ ఆర్.దినేష్ తదితరులు పాల్గొనున్నారు. అనంతరం సా.5.45 గం.లకు ఈరెండు రోజుల సదస్సు ముగియనుంది. కాగా రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవీలియన్‌లో సభా వేదికతో పాటు ముఖ్య అతిథులు, ఇతర అతిథులు, మీడియా తదితరులు కుదుర్చుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే మిగతా ప్లీనరీ హాల్స్ వద్ద కూడా తగిన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా సభా వేదికకు వెలుపల ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో వివిధ వాహనాల పార్కింగ్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఎపి బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచానికి చాటి చెప్పే ప్రక్రియలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ సహా ముంబాయి హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లోని ప్రధాన కూడళ్లు, విమానాశ్రయాల్లో పలు హోర్డింగులు, డిజిటల్ డిస్ప్లే చేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలోని ఇతర ముఖ్య నగరాలు,పట్టణాల్లో కూడా పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నగరమంతా సిఐఐ సదస్సుకు సంబంధించి పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామికవేత్తలను ఆకట్టుకునే రీతిలో ఎపి బ్రాండింగ్ జరిగింది. అంతేగాక వివిధ ప్రసార మాధ్యమాలు ద్వారా సిఐఐ సమ్మిట్‌పై విస్తృతమైన ప్రచారం చేయడం జరిగింది.

**సిఐఐ సమ్మిట్లో పెద్ద ఎత్తున అవగాహనా ఒప్పందాలు**

విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమ్మిట్లో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. ఇప్పటికే 13వ తేదీన పరిశ్రమల శాఖ 9 ఎంఓయులు, ఐఅండ్ఐ 3, ఆహార శుద్ధి శాఖ 4, ఇంధన శాఖ 6, సిఆర్డిఏ 8 ఎంఓయులు కుదుర్చుకోవడం జరిగింది. కాగా 14వ తేది తొలిరోజు సదస్సులో సాయంత్రం 6.30 గం.ల నుండి రాత్రి 7.30. గం.ల మధ్య ప్రధాన వేదిక ప్రాంగణంలో హాల్ నంబరు 7లో పరిశ్రమల శాఖ 14, ఐఅండ్ ఐ 15,ఆహార శుద్ధి శాఖ 6,ఇంధన శాఖ 21 అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. అదే విధంగా చివరి రోజైన 15వ తేది మధ్యాహ్నం 2.30.గం.ల నుండి 3.30 గం.ల మధ్య ప్రధాన వేదిక ప్రాంగణం హాల్ నంబరు 7లో పరిశ్రమల శాఖ 27 ఎంఓయులను,పర్యాటక శాఖ 21,ఐటి శాఖ 7,చేనేత జౌళి శాఖ రెండు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోనుంది.అదే విధంగా ఈరెండు రోజుల్లోను మిగతా హాల్లో కూడా వివిధ సంస్థలతో పలుశాఖలు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోనున్నాయి.

## ఏపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కారు పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. ఒకసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ప్రాజెక్టును మాదిగా భావించి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలతో కలిసి వాట్సాప్ గ్రూప్ లను ఏర్పాటుచేసి పురోగతిపై నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పూర్తి పారదర్శకమైన విధానాలు అనుసరిస్తుండటంతో ఒకరివెంట మరొకరు ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఎఐ, క్వాంటమ్ వంటి అధునాతన సాంకేతికలను అందిపుచ్చుకుంటూ క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి మేం ప్రాధాన్యతనిస్తున్నాం. పరిశ్రమలకు అనువైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడంలో విద్యారంగం కీలకపాత్ర పోషిస్తుంది. యూనివర్సిటీ స్థాయిలో కరిక్యులమ్ ప్రక్షాళన చేసి ఎఐ పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నాం. హైదరాబాద్ ఐఎస్‌బి నమూనాలో ఆంధ్రప్రదేశ్‌లో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు నేతృత్వాన స్కిల్ సెన్సస్ చేపట్టాం. మంగళగిరి నియోజకవర్గంలో తొలుత ఇది విఫలమైంది... ఎఐ ద్వారా స్కిల్ సెన్సస్ చేపట్టాలని చంద్రబాబు గారు మాకు దిశానిర్దేశం చేశారు. సాధారణ ఎసి మెకానిక్, కార్పెంటర్ వంటి వారి స్కిల్ ఎసెస్ మెంట్ కోసం ఎఐ ఆధారిత విధానం అమలు చేస్తున్నాం. దీనిద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నాం. మా ముఖ్యమంత్రి చంద్రబాబుకి కొత్త నగరాలు నిర్మించిన ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పుడు అమరావతి మాదిరిగానే గతంలో సైబరాబాద్ నిర్మించారు. సింగపూర్ ఆర్కిటెక్టుల ద్వారా కృష్ణానది పరీవాహకంలో గుంటూరు – విజయవాడల నడుమ సుందరమైన అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో రైతులను కూడా భాగస్వాములుగా చేశాం. 30 వేల మంది రైతులు రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి వారికి అభివృద్ధిచేసిన ప్లాట్లు ఇస్తామని చెప్పడంతో వారు అంగీకరించారు. భారత్‌లో కొత్తనగరాల నిర్మాణానికి మేం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ విధానం దిక్సూచిగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్‌గా పిలువ వచ్చు. మాకు సుదూర తీరప్రాంతం, తీరం పొడవునా అందమైన నగరాలు ఉన్నాయి. పరిశ్రమలకు అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సమయం నడుస్తోంది. గూగుల్, మెటా, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా మీ కళ్లముందే చరిత్ర సృష్టించబోతున్నాం. మీరు మా రాష్ట్రాన్ని సందర్శించి మేం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించండి. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నెం.1గా ఉండాలన్నదే మా ఆకాంక్ష. మేం క్లస్టర్ బేస్డ్ అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత నిస్తున్నాం. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ ద్వారా పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తున్నాం. ఇందులో మొదటిది వర్టికల్ ఇంటిగ్రేషన్. ఇందులో స్కిల్ డెవలప్ మెంట్, సర్టిఫికేషన్ వంటివి అంతర్భాగంగా ఉంటాయి. రెండవది సోషల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి. టూరిజం, ఎక్సయిజ్ శాఖల్లో ప్రగతిశీల విధానాలను అమలు చేస్తున్నాం. బ్లూకాలర్, వైట్ కాలర్ జాబ్స్ పై కూడా మేం దృష్టి సారించాం. పరిశ్రమల ఆకర్షణకు హాస్పిటాలిటీ కూడా చాలా ముఖ్యం.

ఇందుకోసం రాబోయే అయిదేళ్లలో 50వేల హోటల్ రూమ్‌లను సిద్ధం చేయాలని నిర్ణయించాం. దీనివల్ల రాష్ట్రవ్యా ప్తంగా పరిశ్రమల అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇతర రాష్ట్రాలకంటే మేం ముందువరుసలో ఉండటానికి ఇది కూడా ఒక కారణం. హెచ్ ఆర్ డి, ఐటి శాఖలను నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. వ్యవస్థలో మార్పునకు విద్యాశాఖ సరైందని భావించి దానిని స్వీకరించాను. నేడు ఉన్నతస్థానాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ విద్యద్వారా లబ్ధి పొందినవారే. ప్రాథమిక స్థాయి యూనివర్సిటీ వరకు విద్యావ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. ఐటి శాఖ ద్వారా భవిష్యత్ సాంకేతికలను యువతకు అందించేందుకు ఆ శాఖను చేపట్టాను. దేశంలో హెచ్‌ఆర్ డి, ఐటి శాఖల కలసి నిర్వహించిన మంత్రిని తాను మాత్రమేనని మంత్రి లోకేష్ చెప్పారు.

# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత

**- కోవూరులో అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం - ప్రతి గ్రామంలో టిడిపి పతాకం ఎగరాలి - భారతదేశంలో సామాజిక న్యాయం అమలు చేసిన ఏకైక పార్టీ టిడిపి - అంకితభావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం - మహానేత ఎన్టీఆర్ గారి ఆశీర్వాదాలు, చంద్రబాబు లోని నాయకత్వ లక్షణాలు కలగలసిన యువ కిషోరం నారా లోకేష్ - టిడిపి సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం - వారానికోరోజు పార్టీ కోసం కేటాయించండి, గ్రామ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయండి - చంద్రబాబు నాయుడుకి ఓటరుకి మధ్య కార్యకర్తలే వారధులు - రాష్ట్ర భవిష్యత్తు కోసం కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు మనకు నిత్య స్ఫూర్తి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ గారి ఆత్మీయ ఆశీర్వాదాలతో చంద్రబాబు నాయకత్వంలో యువనేత మంత్రి లోకేష్ ప్రేరణతో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు నియోజకవర్గ కేంద్రంలోని రుక్మిణి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల అధ్యక్షులు, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీల కన్వీనర్లు మరియు పార్టీ అనుబంధ విభాగాలలో పదవులు పొందిన నాయకులచే ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలతో తెలుగుదేశం పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేకంగా రూపొందించిన టిడిపి కేక్ కట్ చేశారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మా తల్లికి మల్లె పూల దండ గేయంతో ప్రారంభమైన కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముందుగా అన్న ఎన్టీఆర్‌తో కలిసి 1983 నుంచి పార్టీకి సేవలందించిన సీనియర్ కార్యకర్తలు మరియు నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పాత నాయకులు మరియు కొత్తగా పదవులు స్వీకరించిన మండల అధ్యక్షులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఘనంగా సన్మానించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న గ్రామ, మండల, మరియు అనుబంధ కమిటీలలో వివిధ పదవులు పొందిన నాయకులకే టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవమే లక్ష్యంగా సమాజ సేవ కోసం అన్న స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీకి పునాదులు వేశారనన్నారు. నాటి నుంచి నేటి వరకు అంకితభావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమన్నారు. అధినేతకు ఓటరుకు మధ్య కార్యకర్తలే వారధులన్నారు. పదవులనేవి కార్యకర్తల సమర్ధతకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల కోసం పని చేసి భవిషత్తులో నాయకులుగా రాణించాలని ఆమె ఆకాంక్షిం చారు. మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ గారి ఆత్మీయ ఆశీర్వాదాలతో చంద్రబాబు నాయకత్వంలో యువనేత మంత్రి లోకేష్ ప్రేరణతో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ముం దుకు తీసుకెళ్లడంలో కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాయకులు కీలకమైన పాత్ర పోషించాలన్నారు. మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యువనేత లోకేష్ సూచనలతో నేను కూడా ఇకపై వారానికి ఒకరోజు పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహిస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. పార్టీలో పదవులు స్వీకరించిన ప్రతి నాయకుడు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ మన పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె స్థానిక నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

వారానికోరోజు పార్టీ కోసం కేటాయించాలని, గ్రామ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి స్థానిక సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు ఏవైనా వుంటే నా దృష్టికి తీసుకొని రావాలని కోరారు. మనందరి మార్గదర్శి, విజన్ ఉన్న నాయకుడు, రాష్ట్ర భవిష్యత్తు కోసం కష్టపడుతున్న చంద్రబాబు నాయుడుని మనం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అన్న యువ నాయకులు మంత్రి లోకేష్ బాబు కార్యాచరణ మనందరికీ ప్రేరణ కావాలని సూచినారు. బూత్ కన్వీనర్ నుంచి ప్రతి యూనిట్, ప్రతి క్లస్టర్ ఇంచార్జి ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారం చూపడంలో చొరవ చూపాలని కోరారు.

పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల కోసం పని చేసి భవిషత్తులో నాయకులుగా రాణించాలని ఆమె స్థానిక నాయకులు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పుల్లారెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి,బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, సీనియర్ నాయకులు జివిఎన్ శేఖర్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన కొత్త, పాత టిడిపి అధ్యక్షులు టిడిపి గ్రామ, అధ్యక్షులు, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీల కన్వీనర్లు మరియు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లే అవుట్‌లో పక్కా గృహాల ప్రారంభోత్సవం - రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి పేదోళ్ల సొంతింటి కల సాకారం చేసిన సిఎం చంద్రబాబు నాయుడు - కూటమి ప్రభుత్వం అధికలారంలోనికి వచ్చాక కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 2 వేల 15 పక్కా గృహ నిర్మాణాలు పూర్తి చేసాం - అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది ప్రభుత్వ సంకల్పం - కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 8 వేల 160 మంది లబ్దిదారులకు త్వరలో ఇళ్ల పట్టాలు అందచేస్తాం - గత ప్రభుత్వ హయాంలో సౌకర్యాలు లేని సొంత స్థలాలలో లేఅవుట్లు వేసి ప్రజాధనం కొల్లగొట్టారు - ఎన్టీఆర్ నగర్ లే అవుట్ల లో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక వసతులు కల్పించండి - గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా పేదల ఇళ్ల నిర్మాణం, ఇంటి స్థలాల మంజూరులో జాప్యం జరిగింది : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 2 వేల 15 పేదల పక్కా గృహ నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు మండలం చిన్న పడుగుపాడు గ్రామంలోని ఎన్టీఆర్ నగర్ లే అవుట్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గారితో కలిసి నిర్మాణాలు పూర్తయిన 38 పక్కా ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ గత ప్రభుత్వం వేసిన లే అవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా పేదల ఇళ్ల నిర్మాణం, ఇంటి స్థలాల మంజూరులో జాప్యం జరిగిందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం నేటి పక్కా ఇళ్ల ప్రారంభోత్సవంతో సాకారం అయిందన్నారు. చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ లే అవుట్‌లో పక్కా ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. నూతన గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లేఅవుట్లో సిసి రోడ్ల కోసం 10 లక్షలు కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది మన ప్రభుత్వ సంకల్పమన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నియోజకవర్గ వ్యాప్తంగా 98 "ఎన్టీఆర్ నగర్ లే అవుట్ల" లో 8 వేల 160 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షితంగా ఉండాలన్నదే సిఎం చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. నియోజకవర్గంలోని ఎన్టీఆర్ నగర్ లే అవుట్లలో తాగు నీరు, రోడ్లు, డ్రైన్లులాంటి మౌలిక వసతులు కల్పించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులను కోరారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్ల మంజూరు చేయించేందుకు కృషి చేయిస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో సౌకర్యాలు లేని సొంత స్థలాలలో లేఅవుట్లు వేసి ప్రజాధనం కొల్లగొట్టారని ఆరోపించారు. వైసిపి పాలనలో విడవలూరు మండలం వావిళ్లలో గిరిజనుల పక్కా గృహాల నిర్మాణంలో కాంట్రాక్టర్లు పాల్పడ్డ మోసాన్ని ఆమె కలక్టర్ హిమాన్షు శుక్లా దృష్టి తెచ్చారు. రాష్ట వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి పేదోళ్ల సొంతింటి కలను సిఎం చంద్రబాబు నాయుడు సాకారం చేశారన్నారు. అనంతరం చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లేఅవుట్లో పూల పుష్పరాణి, మత్స్య పద్మావతి, పోలిశెట్టి వెంకటమ్మ, గందెళ్ళ లక్ష్మి, పొన్నపూడి శాంతమ్మ అనే పక్కా గృహాల లబ్దిదారులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇళ్ల తాళాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ ప్రత్యూష, జిల్లా హౌసింగ్ పిడి వేణుగోపాల్, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, చిన్న పడుగుపాడు సర్పంచ్ లక్ష్మి ప్రసన్న, టిడిపి నాయకులు జెట్టి మదన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంబేటి పెంచలయ్య, బత్తల రమేష్, ఆవుల వాసు తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావం కలిగిన వ్యక్తి మాతూరు శ్రీనివాసులు రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాతూరు శీనన్న మృతి పార్టీకి తీరని లోటన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. విడవ లూరు మండల కేంద్రంలో టిడిపి నాయకులు దివంగత మాతూరు శ్రీనివాసులు రెడ్డి బంధు మిత్రులు నిర్వహించిన సంస్మరణ సభ సందర్భంగా ఆమె మాతూరు శ్రీనివాసులు రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి ఆయన సేవలను కొని యాడారు.

అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మాతూరు శ్రీనివాసులు రెడ్డి చనిపోయే నాలుగు రోజుల ముందు తనను కలిసి కుటుంబ సమేతంగా తిరుమల వెళ్ళడం కోసం లెటర్ అడిగిన విషయాన్ని చెబుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. శీనన్న మృతితో కోవూరు నియోజకవర్గం ఓ రైతు నాయకుడిని కోల్పోయిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాతూరు శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇంటి పెద్దను కోల్పోయి విషాదంలో వున్న శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, ఓర్పు ప్రసాదించాలని ఆమె ప్రార్ధించారు.

# "కోవూరు ర్యాలీలో కదం తొక్కిన జనం"





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకర ణను నిరసిస్తూ, మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైయస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. కిక్కిరిసిన జనంతో, హోరెత్తిన నినాదాలతో దద్దరిల్లిన కోవూరు పట్టణం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా కోవూరు ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. స్థానిక నాయకులతో కలిసి వెళ్ళి, తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి. భారీగా తరలివచ్చిన అశేష జనవాహినికి ధన్యవాదాలు తెలియజేసిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి.

రాష్ట్రంలో ఏ రోజు ఎన్నికలు జరిగినా, కోవూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్న కాకాణి. రాబోయే ఎన్నికల్లో ప్రసన్న కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో కోవూరు నియోజకవర్గ ప్రతినిధిగా శాసనసభలో సగర్వంగా అడుగుపెట్టడం తథ్యమన్న కాకాణి. కోవూరు ర్యాలీకి తనను ఆహ్వానించిన ప్రసన్నకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.

# సంపాదకీయం

## విస్తృత సమ్మిళిత కులగణన ఎలా

కుల గణనను నిర్వహించాలని నిర్ణయించినట్లు గత ఏప్రిల్ 30న మోదీ ప్రభుత్వం ప్రకటించినప్పుడు ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు. సామాజిక న్యాయ సాధనకు పోరాడుతున్నవారు తమకొక విజయం లభించినట్టు ఆనందభరితులు అయ్యారు. ఆ నిర్ణయం తీసుకోవడంలో మోదీ సర్కార్ రాజకీయ అంచనాలు ఏమైనప్పటికీ అసంఖ్యాకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న, అయితే చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తోన్న కులగణన ఎట్టకేలకు సంభవించనున్నది. కుల అసమానతలను రూపుమాపడంలో స్వతంత్ర భారతదేశం తడబడుతూ వ్యవహరిస్తోంది. ఇప్పుడు ఆ అస్థిర పురోగతికి స్వస్తి చెప్పేందుకు దోహదం చేసే ఒక బృహత్తర ముందడుగును కులగణనతో వేయనున్నామనడం సత్య దూరం కాదు. ప్రతిపాదిత కుల గణన విషయంలో జాగ్రత్తగా ఉండవల్సిన అవసరాన్ని రెండు కొత్త పుస్తకాలు మనకు నొక్కి చెప్పుతున్నాయి. వాటిలో ఒకటి సామాజిక శాస్త్రవేత్త త్రిన విథయథిల్ పరిశోధనా గ్రంథం 'Counting Caste' కాగా మరొకటి ప్రముఖ ప్రజా మేధావి ఆనంద్ తెల్తుంబ్డే రాసిన 'The Caste Con Census'. విథయథిల్, తెల్తుంబ్డే ఇరువురూ సామాజిక న్యాయ సాధనకు, కుల నిర్మూలన లక్ష్యాలకు నిబద్ధమైనవారు. కుల గణనపై ఇరువురివీ పూర్తిగా భిన్నమైన దృక్కోణాలు. అయితే విశేషంగా ఆకట్టుకునేవి, లోతుగా ఆలోచింపచేసేవి. ప్రతిపాదిత కుల గణనపై ప్రయోజనకరమైన చర్చను పురిగొల్పే గ్రంథాలవి. సామాజిక న్యాయ సంబంధిత అంశాలపై సంభాషణలను మరింత ప్రగాఢం చేసేవి కూడా అనడంలో సందేహం లేదు. ఆనంద్ తెల్తుంబ్డే దేశవ్యాప్తంగా ప్రఖ్యాతుడు అయిన ప్రజా మేధావి. అంబేడ్కర్ వాది. కుల నిర్మూలనపై అంబేడ్కర్ దృక్పథాన్ని ఎటువంటి మినహాయింపు లేకుండా ఆమోదించేవారి అభిప్రాయాలతో విభేదించేందుకు, వారి ఆలోచనలకు విరుద్ధంగా ఉన్న తన ఆలోచనలను వ్యక్తం చేసేందుకు భయపడని నవ భావ సాహసి. చారిత్రకంగా వివక్షకు గురవుతోన్న అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన సానుకూల చర్య విధానాన్ని ఆయన పూర్తిగా సమర్థిస్తారు. అయితే రిజర్వేషన్లు అనే సానుకూల చర్యను పటిష్ఠం చేసేందుకు సార్వత్రిక విద్య, ఆరోగ్య భద్రతా విధానాలను కూడా సంపూర్ణంగా అమలుపరచాలని ఆయన నొక్కి చెప్పారు. సానుకూల చర్యను మౌలిక సమానత్వాన్ని లక్ష్యిస్తున్న పరివర్తన సాధక విధానాలు, కార్యక్రమాలకు సంధానం చేయాలని ఆయన వాదించారు. కుల గణనపై చర్చ సాధారణంగా ముందే చెప్పదగిన లేదా సూచించదగిన విధంగా సాగడం కద్దు. సామాజిక న్యాయాన్ని డిమాండ్ చేసేవారు కుల గణనను ఆమోదిస్తారు. కులగణన వ్యతిరేకులు కులవ్యవస్థ సమకూరుస్తున్న ప్రత్యేక హక్కులు, సదుపాయాలను బహిరంగంగా లేదా రహస్యంగా సమర్థించేవారై ఉంటారు. ఆనంద్ తెల్తుంబ్డే ఈ కోవకు చెందిన ఆలోచనాపరుడు కాదు. ఆ ఆలోచనారీతులకు భిన్నంగా వివేచించే విలక్షణ మేధావి. వచ్చే ఏడాది నుంచి నిర్వహించనున్న జనాభా గణనలో భాగంగా కుల గణన కూడా జరపాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించడం తమ రాజకీయ ప్రయోజనాలు సాధించుకునేందుకు ఉద్దేశించిన ఒక వ్యూహాత్మక నిర్ణయం మాత్రమేనని ఆయన నిష్కర్షగా చెప్పారు. కుల గణన ఒక వంచన మాత్రమే అన్న ఏకాభిప్రాయం ఉదారవాదుల్లో వ్యక్తమవుతోంది. కుల గణన కులపరమైన గుర్తింపులను మరింతగా బలపరుస్తుందనేది ఆ ఉదారవాదుల ఆక్షేపణ. రిజర్వేషన్ల కోటాలో ఉప కోటాలకు డిమాండ్లు పెరుగుతాయని, ఫలితంగా అసమాన సామాజిక వ్యవస్థకు బాధితులుగా ఉన్న అట్టడుగు కులాల వారు సంఘటితం కావడాన్ని నిరోధిస్తుంది. కుల నిర్మూలన స్పృహతో కూడిన సానుకూల చర్యను బలహీనపరుస్తుంది. కుల గణన సామాజిక న్యాయానికి దోహదం చేసేదికాదని, కుల వ్యవస్థను శాశ్వతం చేయడానికి మాత్రమే అధి సాధనమవుతుందని తెల్తుంబ్డే సైతం తన పుస్తకంలో గట్టిగా వాదించారు. ఆయన కొత్త ఆలోచనలను ప్రేరేపించారు గాని వాటి సహేతుకత గురించి నచ్చచెప్పలేకపోయారు. కేవలం ఏ కులంలో ఎంతమంది ఉన్నారని లెక్కించడం సామాజిక అసమానతలకు పరిష్కారం కాదు, కాబోదని స్పష్టం చేసిన తెల్తుంబ్డే, సంఖ్యా గణన నుంచి సామాజిక అసమానతల సంక్లిష్ట స్వభావంపై లోతైన అవగాహనకు దోహదం చేసే మరింత సూక్ష్మమైన కుల గణన విధానాన్ని ఆయన పరిగణనలోకి తీసుకోలేదు. కుల గణన అనేది అణగారిన కులాల జనాభా లెక్కింపు మాత్రమే కాదని, అగ్రకులాల వారికి కుల వ్యవస్థ సమకూరుస్తున్న ప్రత్యేక హక్కులు, సదుపాయాలను బహిర్గతం చేస్తుందని సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్ పాండే అభిప్రాయపడ్డారు. ప్రతి కుల సమూహ సభ్యుల విద్యార్హతలు, వృత్తిగత ఆచరణలు, ఆర్థిక హోదా మొదలైన వివరాలను కూడా వెల్లడిస్తుందని ఆయన అన్నారు. కుల గణన దానికదే సామాజిక న్యాయసాధనకు దోహదం చేయదు. అయితే అసమానతలను నిర్మూలించేందుకు అవసరమైన విధానాల రూపకల్పనకు, ఆ అమానుష వ్యవస్థను కూల్చివేసే రాజకీయాల ఆవిర్భావానికి అదొక తప్పనిసరి ముందడుగు అవుతుంది. కుల గణన ఎలా నిర్వహించాలన్నదే అసలు ప్రశ్న. అది ఒక ప్రతీకాత్మక చర్యగా ఉండకూడదు. కులం కల్పించే ప్రత్యేక హక్కులను శాశ్వతం చేసేందుకు అది ఏ విధంగాను ఒక సాధనం కాకూడదు. కులగణనతో అందుబాటులోకి వచ్చే సమాచార స్వభావాన్ని, దాన్ని విశ్లేషించే పద్ధతులు విధానపరమైన నిర్ణయాలను అమలుపరిచే వ్యవస్థలు, మరీ ముఖ్యంగా కుల గణనకు పాలకులను పురిగొల్పిన రాజకీయ అజెండాకు సంబంధించిన పలు ప్రశ్నల వియంలో తెల్తుంబ్డే పుస్తకం మనలను జాగరూకులను చేస్తుంది.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం బలగం

**- పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే :బండారు సత్యానందరావు**





**కొత్తపేట, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానిం చారు. బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు పండుగ వాతావరణంలో కొత్తపేట కాపు కళ్యాణ మండపం నందు మండల, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్,గ్రామ మరియు బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల, క్లస్టర్,యూనిట్ ఇన్చార్జ్లు,గ్రామ మరియు బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సమచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం ముందుంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని వారే నిజమైన సైనికులన్నారు. పదవులు పొందిన ప్రతీ ఒక్కరూ పదవిని అలంకారప్రాయంగా చూడకుండా ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని దిశా నిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి సూచించిన వారంతా విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించాలన్నారు. అనంతరం అందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా స్వయంగా ఎమ్మెల్యే బండారు పార్టీ నాయకులు, కార్యకర్తలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ మరియు నాలుగు మండలాల
తెలుగుదేశం నాయకులు కార్యక ర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# శ్రీశ్రీ శంబర పోలమాంబ అమ్మవారు ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



**మక్కువ, (రాజధాని వార్తలు):** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు గిరిజనుల ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన శ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయానికి నూతన ధర్మకర్తల మండలి సభ్యులు బుధవారం నాడు ప్రమాణ స్వీకారం అత్యంత ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ దేవాదాయ శాఖ కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నైదాన చిన తిరుపతి చైర్మన్ గా తీళ్ళ సింహాచలం, అఖ్యానసింహాచలం గొట్టాపు భవాని ,ఆవాల వెంకటేష్, వెలగాడ నారాయణమ్మ, సోనేల సత్యవతమ్మ, గొల్లపల్లి లలిత కుమారి, చీకటి ద్రాక్షారాణి, వంజరాపు రాము వారిని ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి ఆలయ కార్యనిర్వహణ అధికారి బి శ్రీనివాస్ దేవాదాయశాఖ బొబ్బిలి తనిఖీదారు ఎన్ రాజకుమారి. సమక్షంలో నూతన ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగినది. అనంతరం సభ్యుల్లో ఒక్కరైనా నైదాన చిన తిరుపతిని చైర్మన్‌గా తీళ్ల సింహాచలం ప్రతిపాదించగా గొల్లపల్లి లలిత కుమారి ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. నైదాన చిన్న తిరుపతి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి సంధ్యారాణి ఈ సందర్భంగా సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అలాగే వనం గుడి నూతన ఆలయం కట్టుటకు కోటి రూపాయలు మంజూరయ్యాయని త్వరలోనే ఆ పనులు చేపడుతామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. చైర్మన్ నైదాన చిన్న తిరుపతి మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికై తాను కూడా శక్తి వంచన లేకుండా కష్టపడి పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి

**- యువత గంజాయికి దూరం ఉండాలి - జీవితంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలి - గంజాయి స్మగ్లర్లు ఉంటే మాకు తెలియజేయండి - గంజాయి మత్తులో ఎంజాయ్ చేయకండి - వేదికపై ప్రసంగిస్తున్న భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు**





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణ సీఐ నాగరాజు సారధ్యంలో డ్రగ్స్‌పై చైతన్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన పోలీసు బృందాల కళా ప్రదర్శనలో మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఎటువంటి గంజాయి రవాణా జరిగిన పోలీసు వారికి తెలియజేయాలని ఆయన కోరారు యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని బ్రతుకుని నరకం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలని విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.
కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్ఛిన్నం చేసుకున్నారు మనకు కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని అంతేకాకుండా ఈ కళావేదిక్కు సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నానని ఆయన వివరించారు ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారుల చైతన్య కళా ప్రదర్శనలో పట్టణ పోలీస్ అధికారులు వివిధ కాలనీల మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ఎమ్మార్పీఎస్ మాజీ సీనియర్ నాయకులు అలవాల రాజా మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు పెంచాలని ఆర్డీవోకు వినతి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణానికి వస్తున్న ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని, పెద్దాపురం పట్టణం నుండి ఇతర ప్రాంతాలకు బస్సులు బయలుదేరే విధంగా ఏర్పాటు చేయాలని, రిక్వెస్ట్ స్టాపుల్లో బస్సులు ఆపాలని కోరుతూ పెద్దాపురం ఆర్డీవో కార్యాల యంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉచిత బస్సు అనేకమంది సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. అయితే బస్సుల సంఖ్య పెరగకపో వడంతో ప్రజల అనేక అవస్థలు పడుతున్నారన్నారు. 60 మంది ఎక్కాల్సిన బస్సులు 120 మంది పైబడి ఎక్కుతున్నారని బస్సు కండిషన్‌లు కూడా సక్రమంగా లేవన్నారు. కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లేచోట విద్యార్థులు బస్సు ఎక్కడానికి నానా అవస్థలు పడుతున్నారని, వారి కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. పెద్దాపురం పట్టణం నుండి ఇతర ప్రాంతాలకు బస్సులు నడిపే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, గరగపాటి పెంటయ్య, హను మంతు, కూనిరెడ్డి అప్పన్న, రొంగల సుబ్బలక్ష్మి, వీర్రాజు తదితరులు పాల్గొనారు.

# దేశ సమైక్యతకు వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిది

**- వల్లభాయ్ పటేల్ గుర్తుగా రన్ ఫర్ యూనిటీ**
**- అమలాపురంలో రన్ ఫర్ యూనిటీ**




**అమలాపురం, (రాజధాని వార్తలు):** దేశ సమగ్రత, సమైక్యతను పెంపొందించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. దేశ సమైక్యతను చాటి చెప్పేలా అమలాపురంలో బుధవారం జరిగిన రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యతను చాటారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్‌లో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. భారత స్వతంత్రం అనంతరం దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన కీలక పాత్రకు గౌరవంగా ఆయన పుట్టిన రోజున జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. దేశ ఐక్యత, సమైక్యత కోసం ప్రజలకు శాంతి సందేశం ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహిం చబడుతుందన్నారు. దేశ ఐక్యతా అఖండత పరిరక్ష ణకు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని 500కి పైగా దేశిక సంస్థానాల సమ్మేళనంతో ఐక్య భారతంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఆయన సేవను స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ద్వారా మనందరం ఐక్యతకు, సమైక్యతకు అంకితమవుదామనే సందేశాన్ని ఇచ్చారన్నారు. కళాశాలల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకాన్ని చేత బూని ఐక్యతను చాటుతూ స్థానిక ఎస్ కే బీ ఆర్ కళాశాల నుంచి పురవీధుల మీదుగా గడియార స్తంభం వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ చిక్కాల గణేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, గంధం పల్లంరాజు, మోకా వెంకట సుబ్బారావు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన ఎరువులు వాడాలి

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం ఉండూరు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ ఏడిఏ కే దుర్గాలక్ష్మీ, మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీధర్ లు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో ఏడిఏ దుర్గాలక్ష్మి మాట్లాడుతూ జీవన ఎరువుల ప్రయోజనాలను రైతులకు వివరించారు. పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా, ద్రవరూప జీవన ఎరువు ఉపయోగంపై వివరిస్తూ ఈ బ్యాక్టీరియా భూమిలోని లభ్యము కానీ పొటాషియంను కరిగించి మొక్కకు అందిస్తాయన్నారు. మొక్క ఎదుగుదలకు కావలసిన హార్మోన్లను కూడా అందిస్తుం దన్నారు. ఈ కల్చర్ను పశువుల ఎరువు లేదా సేంద్రియ ఎరువుతో కలిపి విత్తనము నాటెప్పుడు లేదా నాటిన వారం రోజులలోపు పొలములో చల్లాలన్నారు. అలాగే కల్చర్ను ఎండ వేడిమి తగలని నీడ ప్రదేశంలో మాత్రమే ఉంచాలన్నారు.

# ఇప్పటికీ అదే గ్లామ్ షో.. శ్రీయ శరణ్ ఉఫ్.. ఉఫ్..!




శ్రీయ శరణ్ ఇప్పటికీ కూడా తన గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. ఒకప్పుడు సౌత్‌లో స్టార్ హీరోలందరితో నటించిన ఈ అమ్మడు పెళ్లి తర్వాత అడపాదడపా సినిమాలు చేస్తుంది. ముఖ్యంగా ఎలాంటి రోల్స్ అయినా చేయడానికి శ్రీయ ఎప్పుడు రెడీగా ఉంటుంది. రీసెంట్‌గా మిరాయ్ సినిమాలో ఆమె చేసిన రోల్ ఆడియన్స్‌ని సర్‌ప్రైజ్ చేసింది. ఆ సినిమా తర్వాత ఈసారి తన గ్లామర్ తో మెస్మరైజ్ చేయడానికి వస్తుంది అమ్మడు. మెట్రో శిరీష్ లీడ్ రోల్‌లో నటిస్తున్న నాన్ వైలెన్స్ సినిమా నుంచి కనకం అనే వీడియో సాంగ్ రిలీజైంది. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలో కనకం సాంగ్‌లో శ్రీయ గ్లామర్ షో కుర్రాళ్లను అలరిస్తుంది. ఈ సాంగ్‌ను భాస్యశ్రీ రచించిన ఈ పాటను యువన్ శంకర్ రాజా, తేజశ్విని నందిభట్ల ఆలపించారు. ఆనంద కృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ నాన్ వైలెన్స్ సినిమా నుంచి కనకం సాంగ్ యూత్ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుంది.

ముఖ్యంగా శ్రీయ గ్లామర్ షో ఆఫ్టర్ లాంగ్ టైం ఆమె ఫ్యాన్స్‌ని ఖుషి అయ్యేలా చేస్తుంది. నాన్ వైలెన్స్ సినిమాలో శ్రీయ స్పెషల్ సాంగ్ కూడా సినిమాకు ప్లస్ అయ్యేలా ఉంది. స్టార్ హీరోయిన్‌గా ఒకప్పుడు తన నటనతో ఆడియన్స్‌ని మెప్పించిన శ్రీయ ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలు తగ్గించింది. ఐతే కూతురు పుట్టిన తర్వాత కూడా తన లుక్స్ విషయంలో ఏమాత్రం డిజప్పాయింట్ చేయట్లేదు శ్రీయ. అందుకే ఆమెతో ఈ సాంగ్ చేయించారు. కనకం సాంగ్‌లో శ్రీయని చూసిన ఆడియన్స్ ఆమె ఇంకా హీరోయి న్‌గా కూడా చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని అంటున్నారు. పెళ్లై ఒక పాప పుట్టిన తర్వాత కూడా శ్రీయ తన ఫిజిక్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఐతే ఈ స్పెషల్ సాంగ్‌తో శ్రీయ తన క్రేజ్‌ని మరోసారి చూపించబోతుంది. నాన్ వైలెన్స్‌లో శ్రీయ సాంగ్ ఆడియన్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. మరి ఈ సాంగ్ సినిమాకు ఎంతవరకు ప్లస్ అవుతుంది అన్నది చూడాలి.

శ్రీయ మాత్రం సాంగ్స్ మాత్రమే కాదు తనకు సూటయ్యే ఎలాంటి రోల్స్ అయినా చేయడానికి రెడీ అని చెబుతుంది. సీనియర్ స్టార్స్‌కి హీరోయిన్స్ దొరకని టైంలో శ్రీయ వారికి బెస్ట్ ఆప్షన్ అయ్యింది. ఐతే ఇప్పుడు సీనియర్స్ తో కూడా స్టార్ హీరోయిన్స్ జతకడుతున్నారు కాబట్టి శ్రీయకు పెద్దగా ఛాన్స్‌లు రావట్లేదు. ఐతే వచ్చిన ఏ చిన్న అవకాశాన్ని కూడా శ్రీయ వదలకుండా తన టాలెంట్ తో మెప్పిస్తూ వస్తుంది. లేటెస్ట్‌గా నాన్ వైలెన్స్ అనే సినిమాలో అమ్మడు స్పెషల్ సాంగ్‌తో మరోసారి తన గ్రేస్ చూపించబోతోంది.

# భయం గుప్పిట్లో బ్రతికా..



చాలామంది హీరోయిన్స్ కు మొదటి సినిమాతోనే గుర్తింపు రాదు. ఎన్ని సినిమాలు చేసినా ఊహించిన స్థాయిలో పేరు రాకుండా ఉండటం సాధారణంగానే జరుగుతూ ఉంటుంది. కేవలం వాళ్ళు చేసే ఒకే ఒక ప్రాజెక్ట్ విపరీతమైన గుర్తింపుతో పాటు విమర్శలు కూడా తీసుకొస్తుంది. 1920 సినిమాతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది ఆదాశర్మ. బాలీవుడ్ లో మూడు సినిమాలు చేసిన తర్వాత పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో నితిన్ నటించిన హార్ట్ ఎటాక్ సినిమాతో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. నితిన్ నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ సాధించింది. కానీ ఊహించిన స్థాయిలో ఆదాశర్మకు అవకాశాలు రాలేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించిన సన్నాఫ్ సత్యమూర్తి అనే సినిమాలో పల్లవి అనే పాత్రలో కనిపించింది. త్రివిక్రమ్ సినిమాల్లో ఇద్దరు హీరోయిన్లు ఉండటం అనేది సహజంగానే జరుగుతుంది. అయితే ఈ సినిమాలో ఏకంగా ముగ్గురు హీరోయిన్లు ఉంటారు. హీరోయిన్‌గా నటించిన ఆదాశర్మను కేవలం ఒక పాత్రకు మాత్రమే పరిమితం చేసేసారు. సన్నాఫ్ సత్యమూర్తి సినిమా తర్వాత సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, గరం, క్షణం వంటి సినిమాలు చేసింది. అయితే ఈ సినిమాల్లో క్షణం సినిమా కొంతమేరకు బాగానే ఆడింది..ఆ తర్వాత రాజశేఖర్ నటించిన కల్కి సినిమాలో కూడా కనిపించింది. ఇన్ని సినిమాలు చేసినా కూడా తనకు పేరు తీసుకొచ్చిన సినిమా ఒకటంటూ కూడా లేదు. కొన్ని సినిమాలు ఎంతటి సంచలనాన్ని సృష్టిస్తాయో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అటువంటి సినిమాల్లో ది కేరళ స్టోరీ సినిమా కూడా ఒకటి. అయితే ఈ సినిమా వచ్చినంత వరకు కూడా మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఆదాశర్మ ఎదురుచూసిందట. మొత్తానికి ఆ సినిమా విడుదలైన తర్వాత నా కెరియర్ మారిపోయింది అంటూ ఆదాశర్మ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పారు. ది కేరళ స్టోరీ సినిమా తర్వాత, బస్తర్ ది నక్సల్ స్టోరీ కూడా చేసింది. ఆ సినిమా కూడా ఒక సంచలనంగా మారింది అయితే ఆ సినిమా విడుదలైనప్పుడు ఆదాశర్మకు చాలా బెదిరింపులు వచ్చేయట. భయం గుప్పిట్లో బ్రతికా అని చెప్పింది. దేశంలో సగం మంది నన్ను చంపాలని అనుకున్నారు మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు వారంతా నన్ను రక్షించారు అంటూ చెప్పింది ఆదా. అలానే స్క్రిప్ట్ ఎంచుకునే విధానంలో ఛాలెంజింగ్ గా ఉండాలి అంటూ మాట్లాడింది.

పాత్రలో బలమైన ఎమోషన్ లేకపోతే నాకు నచ్చదు అలానే యాక్షన్ సీక్వెన్స్ ఉండేటట్లు చూసుకుంటాను. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ కూడా ఉండాలి. నేను చేసే సినిమాలు నా కుటుంబాన్ని కూడా కొంత కదిలించాలి. ఇలాంటివన్నీ లేకపోతే ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుంది అని ఆదాశర్మ చెప్పారు.

# అందాన్ని రాశి పోసినట్లుగా..!



ఊహలు గుసగుసలాడే సినిమాతో పదేళ్ల క్రితం టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసింది. స్టార్ హీరోలకు ఈ అమ్మడు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోలేదు. అయినా కూడా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకోవడంలో సఫలం అయింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయం తెల్సిందే. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా అనిపించినప్పటికీ ఆ తర్వాత బరువు తగ్గి సన్నగా నాజూకుగా కనిపించింది. బరువు తగ్గడంతో టాలీవుడ్‌తో పాటు, ఇతర భాషల్లోనూ ఈ అమ్మడు వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తూ ఉండటంతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ ఉంది. పేరుకు తగ్గట్టు అందాన్ని రాశి పోసినట్లుగా అనిపించే రాశి ఖన్నా ఆకట్టుకునే రూపంతో అలరిస్తుంది. వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా ఎక్కువ సినిమాలు చేయలేక పోయింది అంటూ ఒక నిరుత్సాహం ఉన్నప్పటికీ టైర్ టూ హీరోలతో ఎక్కువగా సినిమాలు చేయడం ద్వారా మంచి విజయాలను సొంతం చేసుకుంది. తెలుగులో ఆఫర్లు తగ్గుతున్నాయి అనుకున్న సమయంలో కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ ఆఫర్లు రావడం ద్వారా రాశి ఖన్నా కెరీర్ మళ్లీ పుంజుకున్నట్లు అయింది. పదేళ్లు దాటినా కూడా ఇంకా ఫుల్ బిజీగా ఉన్న రాశి ఖన్నా ఎప్పటిలాగే సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ఆకట్టుకునే అందంతో పాటు నటనతో మెప్పించే రాశి ఖన్నా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. తాజాగా రాశి ఖన్నా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. క్లీ వేజ్ షోతో మతి పోగొడుతూ, లాంగ్ డ్రెస్‌లో రాశి చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ మేకోవర్‌తో పాటు, మేకప్, డ్రెస్‌కి తగ్గట్లుగా హెయిర్ స్టైల్ ఉండటంతో మెరిసి పోతుంది. రాశి ఖన్నా చూపుతో మతి పోగొడుతోంది అంటూ అభిమానులతో పాటు, అంతా కూడా తెగ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఆకట్టుకునే అందంతో పాటు ఎలాంటి ఔట్‌ఫిట్‌లో అయినా రాశి ఖన్నా భలేగా ఆకట్టుకుంటుంది. అందుకే రాశి ఖన్నా ఎప్పుడు ఏ ఫోటోలు షేర్ చేసినా కూడా ఆకట్టుకుంటూ ఉంది. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇలాంటి ఫోటోలు చూసినప్పుడు స్టార్ హీరోలు ఈమెకు ఆఫర్లు ఇవ్వకుండా తప్పు చేశారు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. పవన్ సినిమాలో సెకండ్ హీరోయిన్ అయినప్పటికీ మంచి గుర్తింపు ఉంటుంది. అందుకే ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా తర్వాత తప్పకుండా తెలుగులో రాశి ఖన్నాకు స్టార్ హీరోల నుంచి ఆఫర్లు వస్తాయి అనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో ఈమె సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు హిందీ సినిమాలు ఉన్నాయి. ఆ సినిమాలు హిట్ అయితే ఉత్తర భారతంలో కూడా కొన్నాళ్ల పాటు రాశి ఖన్నా సందడి కొనసాగే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా తప్పకుండా రాశి ఖన్నా ఆకట్టుకుంటుంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రిలేషన్ కన్ఫర్మ్ చేసిందా?



నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ 2018లో విడుదలైన దడక్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. శ్రీదేవి కూతురు కాబట్టి జాన్వీ మీద కూడా విపరీతమైన ఎక్స్పెక్టేషన్స్ ఉంటాయి అనే విషయం తెలిసిందే. పాత్రలకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను కెరియర్ మొదట్లో చేసినా కూడా అవేవీ బాక్స్ ఆఫీస్ వద్ద ఊహించిన స్థాయిలో సక్సెస్ అందివ్వలేదు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాతో తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా అద్భుతమైన సక్సెస్ సాధించింది. ఆ సినిమా ద్వారా చాలామంది డిస్ట్రిబ్యూటర్స్ కు విపరీతమైన లాభాలు వచ్చాయి. ఆ సినిమాతోనే తెలుగులో మంచి సక్సెస్ అందుకుంది జాన్వి కపూర్. జాన్వి కపూర్ గత కొంతకాలంగా రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. శిఖర్ పహారియా అనే ఒక వ్యాపారవేత్తతో ప్రేమ వ్యవహారం సాగుతున్నట్లు చాలా కథనాలు వినిపించాయి. మరోవైపు శిఖర్ పహారియాకి మంచి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ కూడా ఉంది. కేంద్ర మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ సిండే మనవడు కావడం విశేషం. శిఖర్ పహారియా సోదరుడు వీర్ పహారియా సినిమా రంగంలో నటుడుగా చేస్తున్నాడు. శిఖర్ మాత్రం సినిమాలకు దూరంగా ఉంటూ బిజినెస్ పనులు చూసుకుంటాడు. గతంలో జాన్వీ కపూర్ తో శిఖర్ ఫోటోలు బాగా వైరల్ అయ్యాయి. అయితే వీళ్ళిద్దరి మధ్య మంచి బాండింగ్ ఉంది అని అందరికీ ఒక సందేహం ఉండేది. ఈ సందేహాలు అన్నిటికీ కూడా జాన్వికపూర్ మరోసారి కన్ఫామ్ చేసినట్లు అనిపిస్తోంది. బోనికపూర్ బర్త్డే సెలబ్రేషన్స్ వేడుకల్లో ఆ ఫ్యామిలీకి చెందిన వారంతా పాల్గొన్నారు. అయితే వాళ్లలో శిఖర్ పహారియా కూడా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది.

గెస్ట్‌లా కాకుండా ఒక కుటుంబ సభ్యుడి లాగా ఆ ఈవెంట్లో తెలిసిపోయాడు. ఆ ఫోటోలు బట్టి చూస్తే జాన్వి కపూర్ కన్ఫామ్ చేసింది అని అందరూ అనుకుంటున్నారు. రామ్ చరణ్ పెద్ది ఇక ప్రస్తుతం జాన్వి కపూర్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా మీద కూడా విపరీతమైన అంచనాలు ఉన్నాయి. బుచ్చిబాబు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రంగస్థలం సినిమా మించి ఈ సినిమా ఉండబోతుంది అని చాలామంది అంచనా వేస్తున్నారు. బుచ్చిబాబు కూడా మేకింగ్ విషయంలో అసలు కాంప్రమైజ్ లేకుండా చేస్తున్నాడు అని తెలుస్తుంది. ఈ సినిమా మార్చి 2026 లో రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేయనున్నారు.

# " సర్వేపల్లిలో ఉవ్వెత్తున ఎగిసిన జన కెరటం"

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, వెంకటాచలం మండల కేంద్రంలో వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీని నిర్వహించి, వెంకటాచలం మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. కనివిని ఎరుగని రీతిలో వేలాదిగా తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. ర్యాలీలో ఆద్యంతం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, హోరెత్తిన నినాదాలు. పోలీసులు ఎన్ని విధాలా ఆటంకాలు సృష్టించినా, అడ్డుకునేందుకు ప్రయత్నించినా లెక్కచేయకుండా తరలి వచ్చిన జనం. మైకులు వాడటానికి లేదని పోలీసుల ఆంక్షలు విధించినా, ప్రజల గొంతులే మైకులకన్న మిన్నగా గర్జించి, చైతన్యం నింపిన ఉద్యమ పోరు ర్యాలీ. మా నాయకుడు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో వెంకటాచలం మండల కేంద్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, ప్రజా ఉద్యమం ప్రజలతో కలిసి ర్యాలీని నిర్వహించి, నిరసనను తెలియజేస్తున్నాం. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి కూటమి ప్రభుత్వంపై ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, స్పష్టమైన వ్యతిరేకతను కనబరుస్తున్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ప్రైవేటీకరణపై తమ నిరసనలను తెలియజేస్తున్నా, చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం దౌర్భాగ్యం. చంద్రబాబు అనవసర కార్యక్రమాలు చేసేందుకు ఉన్న నిధులు, ప్రజలకు ఉపయోగపడే మెడికల్ కళాశాలలను పూర్తి చేయడానికి ఎందుకు లేవో సమాధానం చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలకు



అవసరమైన భూమిని, నిధులను సమకూర్చి పెట్టినా, చంద్రబాబు ప్రభుత్వం పూర్తి చేయలేక సాకులు చెబుతుంది. జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి ప్రజలకు ఉపయోగపడి, జగన్మోహన్ రెడ్డి కి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తుంది. మెడికల్ కౌన్సిల్ అనుమతి కలిగిన పులివెందుల మెడికల్ కళాశాలను చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా మూసి వేసే ప్రయత్నం చేస్తుంది. చంద్రబాబు ఎన్నికల్లో మభ్యపెట్టినట్లు, మెడికల్ కళాశాలల విషయంలో కూడా, మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలకు అర్థమైపోయింది. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజా ఉద్యమం ర్యాలీలను నిర్వహిస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన 17 మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశాలలను చంద్రబాబు



ప్రైవేట్ పరం చేయడం దుర్మార్గం. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన 17 మెడికల్ కళాశాలలలో 7 మెడికల్ కళాశాలలో నిర్మాణాలు పూర్తి చేసుకొని 10 మెడికల్ కళాశాలలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి. దేశంలోని ప్రతి రాష్ట్రం తమ రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు నెలకొల్పాలని కోరుకుంటున్నాయి. మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కష్టపడి తెచ్చిన మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతూ, వైద్య విద్య అభ్యసించాలన్న పేద కుటుంబాల పిల్లల ఆశలపై నీళ్లు చల్లుతున్నాడు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన 17 మెడికల్ కళాశాలలు ఒక చారిత్రాత్మక కార్యక్రమం. మెడికల్ కళాశాలల ఏర్పాటు వలన ద్వారా పేద కుటుంబాలకు వైద్య విద్యతో పాటు, కళాశాలల అనుసంధానంగా ఏర్పాటయ్యే, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందే పరిస్థితి ఏర్పడుతుంది. 50 మంది పేద విద్యార్థులు పులివెందుల మెడికల్ కళాశాలలో మెడికల్ కౌన్సిల్ ద్వారా అడ్మిషన్లు పొందే అవకాశం కలిగితే, మెడికల్ సీట్లు వద్దన్న చరిత్రహీనుడు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, చంద్రబాబు మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నాడు. ప్రజల సొమ్ము అయిన మెడికల్ కళాశాలలు, వేల కోట్ల విలువైన భూములను ఎకరా వంద రూపాయల చొప్పున ప్రైవేట్ వ్యక్తులకు చంద్రబాబు కట్టబెడుతున్నాడు. చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాడు. సర్వేపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అనుకున్న దానికంటే ఎక్కువగా ప్రజల నుండి ఆదరణ లభించింది. ప్రజల నుండి సేకరించిన సంతకాలను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌కి అందించి చంద్రబాబు ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని అడ్డుకోవాలని కోరుతాం. చంద్రబాబు ప్రభుత్వంపై కూటమిపాలనపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ప్రజలకు జగన్మోహన్ రెడ్డి పై ఉన్న ప్రేమ అభిమానాలు చెక్కుచెదరలేదు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, నియోజకవర్గాలతో పాటు జిల్లా స్థాయిలో కూడా ర్యాలీలు నిర్వహిస్తాం.

ప్రజలు స్వచ్ఛందంగా తెలుపుతున్న నిరసనలను, కూటమి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి, నిబంధనలతో కట్టడి చేసే ప్రయత్నం చేస్తుంది. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల ఉద్యమాలను అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తుంది. నియంత పాలనను సాగిస్తున్న చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారు. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల అవసరాల కోసం, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అండగా నిలుస్తుంది. స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చి, ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు.

# డక్కిలి టిడిపి మండల అధ్యక్షులుగా పొలంరెడ్డి కోటీశ్వర్ రెడ్డి







**డక్కిలి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా డక్కిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డిని నియమించారు. టిడిపి అధిష్టానం ఆదేశాలతో వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సహకారంతో పొలంరెడ్డి. కోటేశ్వర్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. పార్టీ ఆవిర్భావం నుండి వీరి తండ్రి దివంగత మాజీ ఎంపీపీ పోలంరెడ్డి. వెంకటరెడ్డి దాదాపు 35 సంవత్సరాలుగా డక్కిలి పార్టీ అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టారు. కోటేశ్వర్ రెడ్డి సైతం గత 8 సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. బుధవారం వెంకటగిరిలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యతలు మరొక మారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు మరియు నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకంలో భాగంగా నెల్లూరు జిల్లా..టి పి గూడూరు మండలం వరిగొండ గ్రామంలో ఈ నెల 5వ తేదీ నుంచి 12 వరకు వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడ మైనది. ఇందులో భాగంగా మొక్కలు నాటడం వాటి ప్రాము ఖ్యతను ప్రజలకు తెలియజేయడం అలాగే ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించి ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కలిగించారు. పరిసరాల శుభ్రత గురించి ప్రజలకు వివరించి వైద్య శిబిరం నిర్వహించి గ్రామస్తులకు ఉచిత రక్త పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. శిబిరం చివరి రోజున గ్రామస్తులకు నిత్యావసర వస్తువులు దుప్పట్లు పంపిణీ చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్




సుధారాణి, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీహరి, షావలి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల్లూరు జైల్లో మాజీ మంత్రి జోగి రమేష్ ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి జోగి రమేష్‌ని ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ములఖత్ అయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేష్‌ని కలిసి పలు విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలకు.. ఆ పార్టీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి వారిని జైల్లో పెట్టి నిర్బంధిస్తున్న తీరు చూస్తుంటే కూటమి ప్రభుత్వం ఒక నియంతృత్వ పాలన సాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతుందన్న విషయం ప్రజలం దరికీ అర్థమవుతుందన్నారు. మొదట పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నుంచి మొన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు వరకు ఎలాంటి సంబంధం లేని కేసులు వైసీపీ నేతలపై బనాయించి వారిని అక్రమంగా జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుం దన్నారు. ఈరోజు జోగి రమేష్‌ని కూడా సంబంధం లేని కేసులో అరెస్టు చేసి జైల్లో పెట్టి నిర్బంధించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో చీప్ లిక్కర్ అక్రమంగా తయారు చేసి బాటిల్ పది రూపాయలకు అమ్మడాని జోగి రమేష్ ప్రశ్నించినందుకు ఆయనపై అదే అక్రమ కేసు బనాయించడం అత్యంత జుపుక్సాకమన్నారు.

ఆరోజు స్కిల్ కేసులో చంద్రబాబునాయుడిని అన్ని ఆధారాలు ఉండి అరెస్టు చేస్తే ఒక తండ్రిని అరెస్టు చేస్తే ఆ బిడ్డ బాధ ఎలా ఉంటుందని లోకేష్, పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు గుర్తున్నాయన్నారు. ఈరోజు ఎలాంటి సంబంధం లేని కేసులో జోగి రమేష్ పేరు..చేర్చి అక్రమంగా అరెస్ట్ చేస్తే ఆ కుటుంబం ఎంత మానసిక వేదన అనుభవిస్తుందో వీరికి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇంత అరాచక పాలన ఎక్కడా చూడలేదన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి నిరసన తెలియజేయడం ఆ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. ఇదే వ్యవహార శైలితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తే ప్రజలే ఆ పార్టీ నేతలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# విబిఆర్‌ని కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ నేతలు బుధవారం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డికి ఆత్మీయ సత్కారం చేశారు. అసోసియేషన్ జిల్లా బాధ్యులు విజయ భాస్కర్ రెడ్డితో సమావేశం అయ్యారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను, ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేతలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన వేమిరెడ్డి ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి డి సురేష్ ఉపాధ్యక్షులు దినేష్ రెడ్డి నెల్లూరు సిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, రూరల్ అధ్యక్షులు శ్రీనివాసులు, రూరల్ కోశాధికారి సురేష్, సిటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ప్రమాణ స్వీకారం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ల సారథ్యంలో కోవూరు మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా సాగుతోంది. కోవూరు పట్టణంలోని రుక్మిణి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. ఒకే రోజు దాదాపు 1200 మంది ఇంచార్జిలతో ప్రమాణ స్వీకారం జరగనుంది.

# హైదరాబాద్ నుండి వచ్చి భద్రాచలంలో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న దంపతులు - కుమారుడి జన్మదినం సందర్భంగా రక్తదానం







**భద్రాచలం, (రాజధాని వార్తలు):** సారపాక పట్టణానికి చెందిన విజయరామరాజు కళ్యాణి దంపతుల కుమారుడు చాణిక్య జన్మదినం సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో తలసేమియా పిల్లల కోసం హైద్రాబాద్ నుండి వచ్చి భద్రాచల పట్టణంలోని స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు దంపతులు విజయరామరాజు ఓ పాజిటివ్ బ్లడ్ ను కళ్యాణి ఏ పాజిటివ్ బ్లడ్ ను స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ గత 2 సంవత్స రాల నుండి వారి కుమారుడి జన్మదినం సందర్భంగా ప్రతి సంవ త్సరం రెడ్ క్రాస్ బ్లడ్‌లో తలసేమియా పిల్లల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారని, ప్రస్తుత సమాజంలో రక్తం ఇవ్వాలంటే భయపడే పరిస్థితుల్లో స్వచ్ఛందంగా హైదరాబాద్ నుండి భద్రా చలం వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఒక్క రక్తదానం ద్వారానే ప్రాణదానం చేయవచ్చును అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దంప తులకు శాలువతో సన్మానించి, షీల్డ్‌లను అందజేశారు.

# వైద్య సేవలో నియో విజన్ సేవలు మరువలేనివి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు





**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** చూపు కోల్పోయిన అభాగ్యులకు కంటిచూపును రప్పించి వారి కళ్ళల్లో వెలుగులు నింపడమే ద్యేయంగా పని చేస్తూ విశిష్టసేవలు అందిస్తున్న నియోవిజన్ ఆసుపత్రి వైద్యుల సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ డివిజన్ మెయిన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వాణిజ్య సము దాయం ఆవరణలో నియోవిజన్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కంటి చూపుకు సంబందించిన మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయగా 200 మందికి పైగా బాధితులకు కళ్ళను పరీక్షించి వారికి కావల సిన వైద్య సేవలు అందించారు. 20 మందికి మెడికల్ క్యాంపు ఆవరణలోనే కళ్ళజోడులను అందించగా, 30 మందికి కాటరాక్ట్ సమస్య ఉందని సర్జరీకి సిపార్సు చేసారు. ఈ సందర్బంగా గంటా నూకరాజు మాట్లాడుతూ నియో విజన్ సేవలు అద్భు తంగా ఉన్నాయని అన్నారు. ఎంతోమంది పేదలకు ఉచితంగా కళ్ళ పరీక్షలు నిర్వహించి అక్కడకక్కడే మందులు అందించడం, కళ్ళజోడు అందించడం జరిగిందని అన్నారు. నియో విజన్ సేవలు ఇంకా ముమ్ముందు మా భీమిలి ప్రజలకు అందించాలని గంటా నూకరాజు ఆసుపత్రి సిబ్బందికి విజ్ఞప్తి చేసారు.

# చంద్రబాబూ...భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు : మాజీ ఎమ్మెల్యే “బొత్స” హెచ్చరిక







**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు వెనక్కి తీసుకోకపోతే, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య హెచ్చరించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు, సి.పి.ఐ, విద్యార్థి సంఘాలు బుధవారం గజపతినగరంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. దీంతో గజపతినగరం దద్దరిల్లింది. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రారంభమైన ప్రజా ఉద్యమ ర్యాలీ జాతీయ రహదారి, సిమెంట్ రోడ్, బజార్ వీధిల గుండా తాసిల్దార్ కార్యాలయంకి చేరుకుంది. ర్యాలీ ఆద్యంతం ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హొరెత్తింది. ఈ సందర్భంగా అప్పల నరసయ్య మాట్లాడుతూ, చంద్రబాబు అనాలోచిత నిర్ణయాలు కారణంగా పేద విద్యార్థులు వైద్య విద్యకు, ప్రభుత్వ వైద్యానికి దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు కార్పొరేట్ వ్యాపారుల చేతిలో కీలుబొమ్మగా మారారన్నారు. గత తమ ప్రభుత్వం ఎంతో కష్టపడి 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను తీసుకువస్తే, వాటిని ప్రైవేట్ వ్యాపారులకు ధారాదత్తం చేయాలనే చంద్రబాబు ఆలోచన సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ప్రజా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. 5 వేల కోట్లు రూపాయలు కేటాయిస్తే వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడపవచ్చన్నారు. 2 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిన చంద్రబాబు, ఆ మొత్తాన్ని ఏమి చేశారని ప్రశ్నించారు. అనంతరం తాసిల్దార్ బొంతు రత్న కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పిరుబండి జైహింద్ కుమార్, మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారా యణ, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, ఎంపీపీలు బెల్లాన జ్ఞానదీపిక, సింహాద్రి అప్పలనాయుడు, చల్ల చల్లమ నాయుడు, జడ్పిటిసిలు గార తౌడు, రౌతు రాజేశ్వరి, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, మాజీ జడ్పిటిసి మంత్రి అప్పల నాయుడు, బెల్లాన త్రినాధరావు, గేదెల జగదీష్ , గజపతినగరం వైకాపా నాయకులు కర్రీ రామనాయుడు, సి.పి.ఐ నాయకులు పురం అప్పారావు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోండి - దమ్ముంటే డిబేట్‌కి రండి : మంత్రి “కొండపల్లి” సవాల్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** వైకాపా నాయకులు తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని, ఏదైనా అంశంపై దమ్ముంటే డిబేట్‌కి రావాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ సవాల్ విసిరారు. బుధవారం సాయంత్రం స్థానిక బెల్లాన కన్వెన్షన్ హాల్లో గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, జామి, గంట్యాడ మం డలాల నూతన మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైసీపీ నాయకులు ప్రజలను అబద్ధపు ప్రచారాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ అంశంపై దమ్ముంటే వైసీపీ నాయకులు తనతో డిబేట్‌కు రావాలని సవాల్ చేశారు. ఏ విధమైన సబ్జెక్టు లేని వైసిపి నాయకులు మాటలు చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అంటూ జరిగిందంటే అది టిడిపి హయంలో మాత్రమేనని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని బలమైన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేసి పార్టీని తిరుగులేని శక్తిగా నియోజకవర్గంలో నిలపాలన్నారు. అంతకుముందు నూతన మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, చప్ప చంద్రశేఖర్, కొండపల్లి భాస్కర్ రావు, రాపాక అచ్చం నాయుడు, కే స్వామి నాయుడులతో మంత్రి కొండపల్లి స్వయంగా ప్రమాణం చేయిం చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకలు కోటీశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మాజీ జడ్పిటిసిలు మక్కువ శ్రీధర్, బండారు బాలాజీ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహతో “సమాజ సేవ”లో సబ్ ఇనస్పెక్టర్ యు.మహేష్

**- రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతినిత్యం పాఠశాల పిల్లలను వృత్తి ధర్మంతో పాటు సామాజిక స్పృహతో, సిబ్బంది సహాయంతో జాతీయ రహదారి దాటించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్న ఎస్.ఐయు.మహేష్**



**గజపతినగరం/ బొండపల్లి, (రాజధాని వార్తలు):** వారంధరా పాఠశాలకు వెళ్లే బడి పిల్లలు. అది ప్రతిరోజు ఉదయం 9 గంటలకు బడి గంట మ్రోగి తరగతులు ప్రారంభమయ్యే బొం డపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల. ఆ పాఠశాలకు ప్రతిరోజు వందల సంఖ్యలో జాతీయ రహదారి దాటి విద్యార్థులు వెళ్లవలసిన పరిస్థితి. కానీ ఆ విద్యార్థులు రహదారి నియమాలు పూర్తిగా తెలియక ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నారని వృత్తి ధర్మంతో పాటు, సామాజిక స్పృహతో గ్రహించి బొండపల్లి గ్రామం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పాఠశాల పిల్లలను జాతీయ రహదారి దాటిస్తున్న ఆ గొప్పతనం సబ్ ఇన్స్పెక్టర్ యు.మహేష్ కే దక్కుతుంది అని చెప్పడంలో ఎటువంటి సందేహము లేదు. ఇలా పిల్లలను రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతినిత్యము తన సిబ్బంది సహాయంతో రహదారి దాటించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని యు.మహేష్ తెలియజేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- బొండపల్లి మండలం గ్రామంలో జరిగిన గృహప్రవేశాలలో పాల్గొన్న మంత్రి కొండపల్లి**









**బొండపల్లి/ గజపతినగరం / విజయనగరం, (రాజధాని వార్తలు):** పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం అంకిత భావంతో, చిత్తశు ద్ధితో పనిచేస్తూ ప్రతి సమస్య పట్ల స్పందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం జరిగిన మూడు లక్షల గృహప్రవేశా లలో భాగంగా విజయనగరం జిల్లాలో 8793 గృహాలకు గృహప్రవేశాలు నియోజకవర్గం వారీగా జరిగాయి. ఇందులో భాగంగా గజపతినగరం నియోజకవర్గం బొందపల్లి మండలం అంబటివలస గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఒకే రోజున 8793 మంది నూతన గృహాలలో అడుగు పెట్టడం ఆనందదాయకం అన్నారు. ఇందులో 4052 ఇళ్లకు 8 కోట్ల 11 లక్షలు రూపాయలను ప్రభుత్వం అదనపు సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. పేదలకు ఇళ్ళు కల్పించాలని మొట్టమొదటి స్వర్గీయ ఎన్.టి.ఆర్ గారే తలపెట్టారని, ఆ తర్వాత ప్రధాని మోడీ దేశమంతటా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో విశాఖ వేదికగా సీఐఐ సదస్సులు జరుగుతాయని, రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, దీని వలన అనేక మందికి ఉ పాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. విద్యా భివృద్ధికి, ఉపాధి కల్పనకు సీఎం, పి.ఎంలు కష్టపడుతున్నారని, ఒక ఎం.ఎల్.ఏగా తానూ వారి అడుగు జాడల్లో నడుస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ స్వంత ఇల్లు ప్రతి ఒక్కరి కల యని, నెరవేరడం అదృష్టమని అన్నారు. ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, అందరికీ ఇల్లు మం జూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటి తాళాలు, నూతన వస్త్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ కోరాడ రామకృష్ణ,జనసేన ప్రతినిధి మర్రపు సురేష్, హౌసింగ్ పి.డి మురళి మోహన్, తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు, ఎం.పి.డి.ఓ, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

